క్లుప్తంగా

అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం
జేసీ శ్యాంప్రసాద్



సత్తెనపల్లి: విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు జీవితం స్ఫూర్తిదాయకమని అని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి, తహసీల్దార్ ఎస్.సురేష్, తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, సీఎస్‌డీటీ అరుణ పాల్గొన్నారు.

పెదకూరపాడు: స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు మండలంలోని 75 త్యాళ్ళూరు జెడ్పీ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళి



సత్తెనపల్లి: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు పట్టణంలోని గాంధీ చౌక్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆత్మకూరి వెంకట హరే రామ చెంచయ్య, చలివేంద్ర సంఘం అధ్యక్షుడు శింగరి మధుసూధన్‌రావు, ఆర్యవైశ్య నాయకులు పి.లక్ష్మీ శివనారాయణ, కె.శ్రీవెంకటరత్నం, డి.రవికుమార్, కె.రామకృష్ణ, వి.నాగేశ్వరరావు, ఎస్.వెంకట రమణ, కె.విశ్వేశ్వరరావు, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

వైభవంగా గురు పౌర్ణమి గరుడ వాహన సేవ



సత్తెనపల్లి: ఆషాఢ మాసం శుద్ధ గురు పౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ దైవం అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామికి విశేషంగా స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. చిత్రకవి శ్యాం ఆచార్య రామానుజ దాసన్ గరుడల్వార్ మండపంలో వేంచేసి ఉన్న గరుడల్వార్ మూర్తికి విశేషా పూజలు నిర్వహించారు. భక్తులు సర్వాలంకార భూషితుడైన శ్రీవారికి అత్యంత ఇష్టమైన గరుడ వాహనంపై సత్తెనపల్లి రైల్వేస్టేషన్ పుర విధులలో దర్శనమిస్తూ భక్తులకు అభయ ప్రదానం చేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



పెదకూరపాడు: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శోభారాణి సూచించారు. పెదకూరపాడులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం మంగళవారం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలో జరగుతున్న వివిధ వైద్య, ఆరోగ్య కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలసుకున్నారు. రికార్డులను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వెలుగొండ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, సూపర్‌వైజర్ దిలీప్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మట్టితవ్వకాలపై గట్టి నిఘా

నకరికల్లు: నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ఆర్‌ఐ రాజారెడ్డి హెచ్చరించారు. మండలంలోని త్రిపురాపురం సమీపంలో కొండ నుంచి అనుమతులు లేని ప్రాంతంలో విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మట్టిని తవ్వుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనుమతులు ఉన్న ప్రాంతాన్ని, మట్టిని తవ్వుతున్న ప్రాంతాన్ని రికార్డుల ప్రకారం గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని ప్రాంతంలో మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. జియాలజీ శాఖ వారి ద్వారా సమాచారం సేకరించి తగిన చర్యలకు సిఫారసు చేస్తామన్నారు. ఆయన వెంట వీఆర్వో మార్కు ఉన్నారు.

జగనన్న సురక్షతో ప్రతి అర్హుడికి న్యాయం

- గడప వద్దకే ప్రభుత్వ యంత్రాంగం
- మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: అర్హులందరికీ న్యాయం చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్ మీరాన్ అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ సాంకేతిక తప్పిదాలతో సంక్షేమ పథకాలు అందుకోలేని వారికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న సురక్ష ద్వారా చిన్న చిన్న సాంకేతిక సమస్యలతో అవగాహన లేక ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకం అందలేదన్న మాట పేదల నోట వినిపించరాదన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంకల్పమని చెప్పారు. ఎన్నికల సమయంలో జగనన్న ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో 40 ఏళ్ల అనుభవం, 14 ఏళ్లు సీఎం అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు హయాంలో ఒక్కటైన ఇలాంటి కార్యక్రమం చూశారా అంటూ ప్రజలను ప్రశ్నించగా లేదని సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగనన్న సర్కార్ విత్తు నుంచి పంట విక్రయాల వరకు అండగా నిలుస్తోందని చెప్పారు. మూడో సచివాలయం పరిధిలో 1,438 గృహాలకు గాను 1,213 సర్వే నిర్వహించగా 215 దరఖాస్తులకు గాను 126 అర్జీలను పరిష్కరించి, ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరావు నాయక్, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, షేక్ గని, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, మున్సిపల్ మేనేజర్ సాంబశివరావు, నాయకులు పెద్దింటి వెంకటేశ్వర్లు(చిట్టి), నాగుర్‌బాషా, ఎస్.ఎం.యూనస్, చుక్కా మోషే, లోకా మాధవ పాల్గొన్నారు.

అర్హులకు లబ్ధిచేకూర్చడమే ధ్యేయం

అచ్చంపేట: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధిచేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. మండలంలోని గ్రంథశిరిలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వంద మందికి పైగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారు. ఆధార్ అనుసంధానం చేయించారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దారుకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సుపరిపాలన అందించబట్టే ఇతర రాష్ట్రాలు కూడా మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పద్మాదేవి, సర్పంచి మేకల చిన్న వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షురాలు కె.ఉషారాణి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సీహెచ్.ఎస్సార్కే సాయిరెడ్డి, మాజీ సర్పంచి రావెళ్ల శ్రీధర్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కోటపాటి నరసింహారావు, పీఎంసీ చైర్మన్ కె.శ్రీనివాసరావు, కె.అచ్చయ్య పాల్గొన్నారు.



పట్టణంలో జగనన్న సురక్షలో భాగంగా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెంలో..

రాజుపాలెం: మండలంలోని అనుపాలెం, రెడ్డిగూడెంలలోని గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష మంగళవారం నిర్వహించారు. తహసీల్దారు ఎ.నళిని, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు, సర్పంచులు సానికొమ్ము వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డి, ఎస్‌కే జరీనాతాజ్లు పాల్గొన్నారు. 204 దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ధ్రువపత్రాలను అందించారు. అనంతరం తహసీల్దారు అనుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల రోల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పగడాల ముక్కంటి, పీఎస్ నాగేశ్వరరావు, ఎస్‌కే జానీ, ఏపీఎం సునీత, ఏపీవో సీహెచ్ వెంకటేశ్వర్లు, బాషా, సచివాలయాల మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్ పాల్గొన్నారు.



గ్రంథశిరిలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పారుపల్లిలో..

క్రోసూరు: బయ్యవరం, క్రోసూరు-1 లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బయ్యవరంలో 191 అర్జీలు, క్రోసూరు -119 అర్జీలు తీసుకోవటం జరిగిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ జియావుల్ హక్, ఈఓపీఆర్డీ పి.శివరామయ్య, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ జమీలా గఫూర్, ఏఎంసీ ఉప చైర్మన్ గార్లపాటిదాసు, అనుమలు కోటిరెడ్డి, వెలది అప్పారావు, డాక్టర్ షరీఫ్, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా క్రోసూరు-1లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ బి.మహేష్, సర్పంచి మల్లా చందమామ, వైస్ సర్పంచ్ షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

నూతన కోర్టు కాంప్లెక్స్ నిర్మించాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగారెడ్డి

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని అన్ని కోర్టులను కలిపి ఒకే చోట న్యాయవాదులు, కక్షిదారులు, కోర్ట్ సిబ్బందికి అనువైన స్థలంలో 'నూతన కోర్టు కాంప్లెక్స్' నిర్మించాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి డిమాండ్ చేశారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) ఏపీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం సత్తెనపల్లి తాలూకా కోర్టు ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహం వద్ద నిర్వహించిన డిమాండ్స్ డేలో ఆయన మాట్లాడారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టాలన్నారు. న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ రూ.8 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డెత్ బెనిఫిట్స్ అమౌంట్ రూ.30 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. అడ్వకేట్స్ కాలనీ ఏర్పాటు చేసి అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని చెప్పారు. తొలుత న్యాయదేవత విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఐఏఎల్ ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నరిశేటి.వేణుగోపాల్, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వీరభాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు చిట్టా విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఏపీపీ కె. హనుమయ్య, పి.వెంకటకోటయ్య, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, జె.విజయ్‌కుమార్, బి.సంగీతరావు, డి.శ్రీనివాస్, బత్తిన శ్రీనివాస బాబు, ఊటుకూరి పాపారావు, సూరె వీరయ్య, చెవల బాలకోటయ్య, పోతల రవి కుమార్, గంటా వెంకటశివ, చావా బాబూరావు, విద్యాసాగర్ రెడ్డి, షేక్ నాగూర్ బాబు, చిట్టా భరద్వాజరెడ్డి, ఆకుల నాగార్జున పాల్గొన్నారు.



పట్టణంలోని కోర్టు ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహం వద్ద డిమాండ్స్ డే లో న్యాయవాదులు

రోడ్డు పనులు పరిశీలన

అమరావతి: అమరావతి- బెల్లంకొండ రోడ్డు పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మరో తొమ్మిది నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని చెప్పారు. సుమారు 47 కిలోమీటర్ల మేర 149 కోట్ల రూపాయల నిధులతో 10 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నామన్నారు. అలాగే ఈ రోడ్డులో ఉండే గ్రామాల పరిధిలో సుమారు 7కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని వివరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

క్రోసూరు: క్రోసూరు, అచ్చంపేట మండలాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఎం.బసవరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ ఉండదని చెప్పారు. సత్తెనపల్లి మండలంలోని అబ్బూరు సబ్‌స్టేషన్ పరిధిలో మెయిన్‌లైన్లు వేస్తున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

కొండమోడు విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

రాజుపాలెం: మండలంలోని కొండమోడులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను దేవరంపాడుకు చెందిన రైతులు మంగళవారం ముట్టడించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది సమస్యలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కోరారు.

దోమలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

మలేరియా నివారణ జిల్లా అధికారి రవీందర్ రత్నాకర్

సత్తెనపల్లి: గడప గడపను సందర్శించి ప్రజలకు దోమలపై అవగాహన కల్పించాలని మలేరియా నివారణ పల్నాడు జిల్లా అధికారి కె.రవీందర్ రత్నాకర్ అన్నారు. పట్టణంలోని వెంగళరెడ్డి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే నిర్వహించారు. అనంతరం డెంగీ నివారణ మాసోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్నారు. రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పించాలని హెల్త్ సెక్రటరీలకు, ఆశ కార్యకర్తలకు సూచించారు. అనంతరం 15వ సచివాలయం పరిధిలోని గంపావారి వీధి సందర్శించి ఇంటింటికి తిరిగి నీటి నిల్వల్లేకుండా చూడాలని కోరారు. గాబులు, తొట్టెలు పై మూతలు పెట్టుకోవాలని అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, ఇంటి తలుపులకు, కిటికీలకు మెష్‌బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ధర్మ, డాక్టర్ మహబూబ్ అలీ, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి సిహెచ్.ప్రభాకర్ రెడ్డి, డెప్యూటీ పారా మెడికల్ అధికారి నాగేశ్వరరావు నాయక్, హెల్త్ విజిటర్ పి.ప్రేమకుమారి, మలేరియా హెల్త్ సూపర్‌వైజర్స్ బి.రోశయ్య, వై.రాజేష్ పాల్, హెల్త్ అసిస్టెంట్స్ ఎంపీ కిరణ్‌బాబు, ఎస్ఎం హుసేన్, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

అచ్చంపేట: దోమకాటులో డెంగీ లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఇంటి పరిసరాలలో దోమల వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల సూచించారు. డెంగీ నివారణ మాసోత్సవాలలో భాగంగా అచ్చంపేటలో మంగళవారం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, డాక్టర్ ఇన్నారావు, హెల్త్ ఎడ్యుకేటర్ పార్వతి పాల్గొన్నారు.

ఫణిదంలో..

సత్తెనపల్లి: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి యు.శ్రీలక్ష్మీ కవిత అన్నారు. సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ డెంగీ నివారణ మాసోత్సవంపై మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంఓ సీహెచ్ వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి రూరల్ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎం.సుబహాన్ బెగ్, ఎంపీహెచ్ఈఓ షేక్ మొహమ్మద్ ఖదీర్ పాల్గొన్నారు.



ర్యాలీలో పల్నాడు జిల్లా మలేరియా నివారణ అధికారి రవీంద్రరత్నాకర్

సకలేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన జేసీ

మాదల(ముప్పాళ్ల): మండలంలోని మాదల గ్రామంలోని చారిత్రక సకలేశ్వరస్వామి ఆలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ మంగళవారం సందర్శించారు. పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఇటీవల ఆలయాన్ని సందర్శించి అక్కడి చారిత్రక ఆనవాళ్లను పరిశీలించి జిల్లా అధికారులకు వివరించారు. ఆ మేర జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆలయాన్ని సందర్శించి, ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆలయ చరిత్రను పూజారి సుబ్రహ్మణ్యం ద్వారా తెలుసుకున్నారు. ఆయనతోపాటు తహసీల్దార్ ఎం.భవానీశంకర్, ఉపసర్పంచి సైదా, వీఆర్వో హరిప్రసాద్ ఉన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేత

పలుదేవర్లపాడు(ముప్పాళ్ల): పలుదేవర్లపాడు, నార్నెపాడుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ ఎం.భవానీశంకర్, ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, డీటీ లక్ష్మీప్రసాద్ ధ్రువీకరణపత్రాలు అందించారు. పలుదేవర్లపాడులో 264 మంది, నార్నెపాడులో 124 మందికి ధ్రువీకరణపత్రాలు అందించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు కెజియా రాణి, పి.యలమంద, ఎంపీటీసీ ఎం.ఏసమ్మ, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ మండల వెంకటేశ్వరరెడ్డి, ఈఓపీఆర్డీ రూపవతి, ఏఓ అరుణ పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు ప్రజల మద్దతు

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- పారుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

క్రోసూరు: అవినీతిలేని పారదర్శక పాలనకు ప్రజల మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని పారుపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. అక్కడ ప్రజలతో ఇంకా ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పీసపాడు సచివాలయ పరిధిలోని పారుపల్లి గ్రామానికి రూ.11.30 కోట్ల సంక్షేమ ఫలాలు అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో రూ.1.19 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విప్పల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.



పారుపల్లిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ఆట్యాపాట్యాలో నకరికల్లు విద్యార్థుల ప్రతిభ

నకరికల్లు: ఆట్యాపాట్యాలో నకరికల్లుకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రతిభను చాటినట్లు ప్రధానోపాధ్యాయురాలు కె.రంగాదేవి అన్నారు. ఈనెల 1,2 తేదీల్లో ఆట్యాపాట్యా క్రీడలో తూర్పుగోదావరి జిల్లా తునిలో రాష్ట్ర స్థాయి బాలబాలికల జట్ల రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పల్నాడు జిల్లా బాలబాలికల జట్లు రాష్ట్ర చాంపియన్‌షిప్‌ను సాధించాయి. బాలబాలికల జట్లలో పాల్గొన్న 12 మంది నకరికల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. క్రీడాకారులు ప్రతిభను చాటేందుకు రాష్ట్రస్థాయి శిక్షణనిచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌లు టి.నగేష్, చింతా పుల్లయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ షేక్.మస్తాన్‌వలి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించారు.



నకరికల్లుకు చెందిన క్రీడాకారులతో ఫిజికల్ డైరెక్టర్‌లు, ప్రధానోపాధ్యాయురాలు కె.రంగాదేవి

బలహీనవర్గాల అభ్యున్నతికి మోహన్ రంగా కృషి

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వంగవీటి మోహన రంగా, ఆర్యవైశ్య ఆణిముత్యం, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో దివంగత వంగవీటి మోహన రంగా, కొణిజేటి రోశయ్య జయంతి మంగళవారం నిర్వహించారు. తొలుత రంగా, కొణిజేటి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగార్జున నగర్‌లోని తెలగా హాస్టల్‌లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్య నాయకుడు, సామాజిక సేవకుడు వెలుగూరి శరత్ ఆధ్వర్యంలో కలాం చేయూత కార్యక్రమంలో భాగంగా మహనీయుల జయంతిని పురస్కరించుకొని మూడు వెట్ గ్రైండర్లు, ఒక కుట్టు మిషన్, ఒక ట్రై సైకిల్‌ను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పక్కాల సూరిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, కొత్తా రామకృష్ణ, సత్తెనపల్లి తాలూకా తెలగ సంఘం అధ్యక్షుడు ఆకుల శివయ్య, బగ్గి నరసింహారావు, తాళ్ళూరి మోహన్ బాబు, పెద్దింటి వెంకటేశ్వర్లు(చిట్టి), ఆకుల హనుమంతురావు, ఆకుల రమేష్, అయ్యప్ప, బండి మల్లికార్జునరెడ్డి, తలతల భాస్కరరెడ్డి ఉన్నారు.

నిరుపేదల ఆశా జ్యోతి వంగవీటి: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: బలహీన, బడుగు వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వంగవీటి మోహనరంగా జయంతి మంగళవారం మండలంలోని ఓర్వకల్లులో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా అందరివాడని, కార్మికుల, రైతుల పక్షపాతి అని అన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకులు బి.హనుమంతరావు, సర్పంచి కె. పేరయ్య, మాజీ సర్పంచి కిషోర్, పూల వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు ఉప్పుసాంబయ్య, దేవస్థాన కమిటీ చైర్మన్ పూలపెదహనుమయ్య, వైస్ చైర్మన్ గంగిరెడ్డి కొటిరెడ్డి, ఉప సర్పంచి రవిబాబు, పసుపులేటి జనార్ధన్ పాల్గొన్నారు.

నకరికల్లులో..

నకరికల్లు: స్థానిక పాతూరులో వంగవీటి మోహన రంగా జయంతిని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

క్రోసూరులో..

క్రోసూరు: వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు క్రోసూరులో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక జాతీయ నాయకుల విగ్రహాల సెంటర్‌లోని వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెలది అప్పారావు, ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ పి.కోటయ్య పాల్గొన్నారు.

అమరావతిలో..

అమరావతి: వంగవీటి మోహనరంగా జయంతి స్థానిక పోస్టాఫీస్ సెంటర్లో పోలిశెట్టి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులఅర్పించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, కరుణకుమార్, అలా లక్ష్మీనారాయణ, పోలిశెట్టి శాయిబాబు, ఎం.రమేష్, వెంపా వాసు, రోసిబాబు, పాలకాయల శ్రీనివాసరావు, సల్మాన్, ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిధిలోని మల్లాదిలో వంగవీటి మోహనరంగా విగ్రహానికి మాజీ ఎంపీపీ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు పూలమాలలు వేసి ఘననివాళులఅర్పించారు.



పట్టణంలోని నాగార్జుననగర్‌లోని రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు



ఓర్వకల్లులో మోహనరంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు తదితరులు



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు న్యాయం చేస్తాం

- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్
- పేరేచర్ల- కొండమోడు రోడ్డు విస్తరణ రైతులతో సమావేశం

సత్తెనపల్లి: రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల, కంకణాలపల్లి, సత్తెనపల్లి రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. మొత్తం మూడు గ్రామాలకు సంబంధించి 113 మంది రైతులు భూములు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి, తహసీల్దార్ ఎస్.సురేష్ పాల్గొన్నారు.

నేడు మరో మూడు గ్రామాల సమావేశం

సత్తెనపల్లి: పట్టణంలోని ఆర్డీ ఓ కార్యాలయంలో పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న సత్తెనపల్లి మండలానికి చెందిన రైతులతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ బుధవారం ఉదయం సమావేశం కానున్నారు. రహదారి విస్తరణకు సంబంధించి భూములు కోల్పోతున్న రైతుల పరిహారానికి సంబంధించి వారితో చర్చించనున్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్
- నందిగామలో జగనన్న సురక్ష

సత్తెనపల్లి: అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏదైనా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు పొందలేని వారికి జగనన్న సురక్ష ద్వారా పొందవచ్చునన్నారు. ప్రతి పేదవాడు సంక్షేమ పథకాలు పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వీటిని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. తొలుత రిజిస్ట్రేషన్ విధానాన్ని, ఆధార్ సెంటర్‌ను పరిశీలించారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు, కౌలురైతు లకు సీసీఆర్సీ కార్డులు, సబ్సిడీపై కందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎన్ రా జకుమారి, మండల ప్రత్యేక అధికారి ఏ సుధాకర్, ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, తహసీల్దార్ ఎస్.సురేష్, ఈఓపీఆర్డీ దయాసాగర్, సత్తెనపల్లి ఇన్‌చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రామ్మోహన్‌సింగ్, ఏపీడీ పీ వెంకటనారాయణ, ఏపీఎం కృపావేణి, సర్పంచి బలిజేపల్లి ర మాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ రఫీ, జంగాల సంపత్‌కుమార్, ఆళ్ల జగ్గయ్య, నరేష్ పాల్గొన్నారు.



నందిగామలో జగనన్న సురక్షలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న జేసీ శ్యాంప్రసాద్

167 ధ్రువీకరణ పత్రాలు అందజేత

పెదకూరపాడు: మండలంలోని కాశిపాడు, కంభంపాడు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంగళవారం 167 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. కాశిపాడు సచివాలయం పరిధిలో 48, కంభంపాడు సచివాలయం పరిధిలో 119 ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, సచివాలయాల మండల కన్వీనర్ మాగులూరి అనిల్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ షేక్ షరీఫ్, గ్రామ సర్పంచి ఆర్తిమళ్ల నాగేశ్వరరావు, వైఎస్సార్ సీసీ నాయకులు కంకణాల శివాజీ, మండల ప్రత్యేకాధికారి ధనలక్ష్మి, తహసీల్దార్ క్షమారాణి, ఎంపీడీఓ నరసింహారావు పాల్గొన్నారు.